@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం 25, ఫిబ్రవరి 2024 | పేజీలు: 04

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి..



- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..

2లో..

## మేడారం మహా జాతర విజయవంతం

- నేటివరకు భక్తులు వస్తూనే ఉంటారు..
- అధికారులు కూడా ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క

2






# ధరణి దరఖాస్తులు పరిష్కరించండి

- మార్చిలో తహసీల్దార్ ఆఫీసుల్లో హెల్ప్ డెస్క్‌లు
- 2.45 లక్షలపైగా పెండింగ్ దరఖాస్తుల పరిశీలన
- అప్రూవ్, రిజెక్ట్ చేసినా రిపోర్టులు తప్పనిసరి
- ధరణి కమిటీ సూచనతో పరిష్కారానికి మార్గాలు
- తుది నివేదిక ప్రకారం చట్టసవరణ లేదా కొత్తచట్టం..
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

"ఎలాంటి వివాదాలు, చిక్కులు లేకుండా భూ రికార్డులను నిర్వహించాలి. అందుకు అవసరమైన పరిష్కారాలను అన్వేషించాలి. ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలి. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లో సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి."
– సీఎం రేవంత్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 24:**

'ధరణి'పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 2.45లక్షల దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధరణిపై ఏర్పాటైన కమిటీ చేసిన సూచనలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందించాలని, రైతులు మిగతా 2లో..



# టీడీపీ, జనసేన తొలి జాబితా విడుదల

## 94టీడీపీ, 24జనసేన అభ్యర్థులకు చోటు

- జనసేనకు 3 లోక్‌సభ స్థానాల కేటాయింపు..
- యువత, మహిళలకు పెద్దపీట వేసిన టీడీపీ..

**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-ఫిబ్రవరి24:**


**తెలుగుదేశం, జనసేన** పార్టీల తరఫున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెదేపా అధినేత చంద్ర మిగతా 2లో..



## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

- వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహిస్తాం..
- మంత్రి పొన్నం కీలక ప్రకటన

2



## టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

2



# వనంలోకి సమ్మక్క..

- తిరిగి అడవికి చేరిన వన దేవత.. కన్నెపల్లికి సారలమ్మ
- నిత్యపూజ స్థలాలకు పగిడిద్దరాజు, గోవిందరాజులు..
- ఉద్విఘ్నంగా సాగిన చివరి ఘట్టం..
- ముగిసిన మేడారం మహాజాతర..
- బుధవారం తిరుగువారం పండుగ

2

## సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం..

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వైటీపీఎస్ ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష
- యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల వేగవంతం
- జాప్యం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం

2



## ఘోర ప్రమాదం

- భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా
- 7మంది చిన్నారులు సహా 15మంది మృతి


2

# కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

- ఛత్తీస్‌ఘడ్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ప్రధాని మోడీ ఘాటు విమర్శలు

**నేటి ఫోకస్ న్యూస్, రాయ్‌పుర్-ఫిబ్రవరి24:**

కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపులకు కేరాఫ్ అని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని తూర్పారబట్టారు. ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. విక్షిత్ భారత్, విక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా మోదీ మిగతా 2లో..



నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం 25, ఫిబ్రవరి 2024

# ధరణి దరఖాస్తులు పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి..)

ఇబ్బందిపడకుండా దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్ కార్యాలయాల స్థాయిలో మార్చి తొలి వారంలోనే దరఖాస్తుల పరిష్కారానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం సీఎం రేవంత్ రాష్ట్ర సచివాలయంలో ధరణి పోర్టల్‌పై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్‌కుమార్, రేమండ్ పీటర్, నవీన్ మిట్టల్, మధుసూదన్, రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎంఆర్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి కమిటీ ప్రాథమిక నివేదికను అందజేయగా.. కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ ఆ వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో 2020లో అమల్లోకి వచ్చిన కొత్త ఆర్‌వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని, ఆ చట్టమే అన్ని అనర్థాలకు మూలమని ధరణి కమిటీ సభ్యులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళనతో చిక్కులు వచ్చాయని, ఆ రికార్డులనే ప్రామాణికంగా తీసుకోవడంతో భూసమస్యలు, భూరికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని వివరించారు. లక్షలాదిగా సమస్యలు పేరుకుపోయాయని, రికార్డుల్లో చిన్న అక్షర దోషమున్నా సవరించుకునేందుకు జిల్లా కలెక్టర్ వరకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో 35 మాడ్యూల్స్ ఉన్నా.. ఎలాంటి సమస్యకు ఏ మాడ్యూల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేక రైతులు ఇబ్బందిపడుతున్నారని సీఎంకు వివరించారు. ఇప్పటికే లక్షలాది మంది రైతులు పెట్టుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని.. దరఖాస్తు చేసుకున్న ప్రతిసారీ వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి రావడం రైతులకు భారంగా మారిందని తెలిపారు. ప్రస్తుత ధరణి పోర్టల్‌ను రైతులకు ఇబ్బంది లేకుండా మార్చాలంటే.. కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని సవరించాలని, లేదా మరో కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిందేనని స్పష్టం చేశారు. కాగా.. రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో.. నిషేధిత జాబితాలోని భూముల క్రయవిక్రయ లావాదేవీలు జరగడం, ఈ రికార్డుల ఆధారంగా రైతుబంధు జమచేయడంతో జరిగిన కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అంశాలపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. వీలును బట్టి కొత్త ఆర్‌వోఆర్ చట్టానికి సవరణలు చేద్దామని.. లేదంటే మరో కొత్త చట్టం తీసుకువచ్చే అం శాన్ని పరిశీలిద్దామని సమీక్షలో సీఎం రేవంత్ చెప్పారు. ధరణి కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగానే భూముల సమస్యలపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పుడున్న సమస్యల పరిష్కారం కోసం తీసుకునే నిర్ణయాలతో.. భవిష్యత్తులో కొత్త సమస్యలు రాకూడదన్నారు. ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా దోషరహితంగా భూరికార్డులు తయారుచేసేలా చర్యలు తీసుకుందామన్నారు. ఇందుకోసం లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్య తలను ఎవరికి అప్పగించాలన్న అంశంపైనా చర్చ జరిగింది. ప్రస్తుతం పోర్టల్‌ను నిర్వహి స్తున్న ప్రైవేటు ఏజెన్సీ కాలపరిమితి కూడా ముగుస్తున్న నేపథ్యంలో.. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్‌ఐసీ) లేదా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)కు అప్పగించే విషయాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశిం చినట్టు సమాచారం. ధరణి పార్ట్–బీలో చేర్చిన 13.5 లక్షల ఎకరాల భూముల విషయంపైనా సమీక్షలో చర్చిం చారు. ఈ భూముల సమస్యను పరిష్కరించేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.

# టీడీపీ, జనసేన తొలిజాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

బాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి విడుదల చేససిన తొలి విడత అభ్యర్థుల జాబితాలో చాలా విశేషాలు ఉన్నాయంటున్నాయి ఆపార్టీ వర్గాలు. ఇందులో టీడీపీ 94 మందికి ఈ లిస్ట్‌లో చోటు కల్పించగా... 24 స్థానాల్లో పోటీ చేయబోతున్న జనసేన కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే వెల్లడించింది. మిగతా వారి వివరాలు త్వరాలనే చెబుతామంటున్నారు పవన్ కల్యాణ్.. 94 మందితో కూడిన టీడీపీ మొదటి జాబితా పరిశీలిస్తే జాగ్రత్తగా జాబితా విడుదల చేసినట్టు చెబుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు, గతంలో హామీ ఇచ్చినట్టు యువతకు కూడాచోటు కల్పించారు. మహిళలకు తగిన స్థాయిలో స్థానం ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన జాబితాలోని 94 మందిలో 23 మంది కొత్తవారికి పోటీ చేసే అవకాశం కల్పించింది. చాలా వేదికలపై యువతు చోటు కల్పిస్తామని చంద్రబాబుతోపాటు లోకేష్ కూడా చెప్పారు. ఈసారి రాజకీయం మనదేనంటూ యువతను ప్రోత్సహించారు. అన్నట్టుగానే ప్రస్తుతం విడుల చేసిన జాబితాలో 23 మందికి స్థానం కల్పించారు. ఈ జాబితాలో 25 నుంచి 35 ఏళ్లు ఉన్న వాళ్లు ఇద్దరు ఉన్నారు. 36 నుంచి 45 మధ్య వయసు కలిపిన నేతలు 22 మంది ఉన్నారు. 46 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వాళ్లు 55 మందికి చోటు దొరికింది. 60 ఏళ్లకు పైబడిన వాళ్ల సంఖ్య 20గా ఉంది. మొదటి జాబితాలో ప్రకటించిన లిస్ట్‌లో 13 మంది మహిళలకు చోటు దక్కింది. ఈ జాబితాలో పీజీలు చదివిన వారు 28 మంది ఉంటే... డిగ్రీ చదివిన వాళ్లు 50 మంది ఉన్నారు. డాక్టర్లు ముగ్గురు, పీహెచ్‌డీలు చేసిన వాళ్లు ఇద్దరు. ఒకరు ఐఏఎస్ ఆఫీసర్ ఉన్నారు. ఈ జాబితా తయారీలో చాలా అధునాతనమైన పద్దతులను ఉపయోగించి అభ్యర్థులను ఎంపిక చేశామంటున్నారు చంద్రబాబు. కోటీ 3 లక్షల 33 వేల మందికిపైగా ప్రజల అభిప్రాయాలు తీసుకొని అభ్యర్థుల వడపోత జరిగిందన్నారు.

**జనసేన అభ్యర్థుల జాబితా..**

నెల్లిమర్ల–లోకం మాధవి
అనకాపల్లి–కొణతాల రామకృష్ణ
రాజానగరం–బత్తుల బలరామకృష్ణ
కాకినాడ రూరల్–పంతం నానాజీ
తెనాలి–నాదెండ్ల మనోహర్

**తెదేపా అభ్యర్థుల జాబితా..**

ఇచ్ఛాపురం– బెందాళం అశోక్
టెక్కలి–అచ్చెన్నాయుడు
ఆమదాలవలస–కూన రవికుమార్
రాజాం–కోండ్రు మురళి
కురుపాం – తొయ్యక జగదీశ్వరి
పార్వతీపురం – విజయ్ బోనెల
సాలూరు – గుమ్మడి సంధ్యారాణి
బొబ్బిలి–ఆర్‌ఎస్‌వీకేకే రంగారావు (బేబి నాయన)
గజపతినగరం – కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం – అదితి గజపతిరాజు
విశాఖ ఈస్ట్ – వెలగపూడి రామకృష్ణబాబు
విశాఖ వెస్ట్ – పీజీవీఆర్ నాయుడు
అరకు – సియ్యారి దొన్ను దొర
పాయకరావుపేట – వంగలపూడి అనిత
నర్సీపట్నం – చింతకాయల అయ్యన్నపాత్రుడు
తుని–యనమల దివ్య
పెద్దాపురం – నిమ్మకాయల చినరాజప్ప
అనపర్తి – నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి
ముమ్మిడివరం – దాట్ల సుబ్బరాజు
పి.గన్నవరం – రాజేశ్ కుమార్
కొత్తపేట – బండారు సత్యానంద రావు
మండపేట – జోగేశ్వరరావు
రాజమండ్రి సిటీ – ఆదిరెడ్డి వాసు
జగ్గంపేట – జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
ఆచంట – పితాని సత్యనారాయణ
పాలకొల్లు – నిమ్మల రామానాయుడు
ఉండి – మంతెన రామరాజు
తణుకు – అరిమిల్లి రాధాకృష్ణ
ఏలూరు – బడేటి రాధాకృష్ణ
చింతలపూడి – సోంగ రోషన్
తిరువూరు – కొలికపూడి శ్రీనివాస్
నూజివీడు – కొలుసు పార్థసారథి
గన్నవరం – యార్లగడ్డ వెంకట్రావు
గుడివాడ – వెనిగండ్ల రాము
పెడన – కాగిత కృష్ణ ప్రసాద్
మచిలీపట్నం – కొల్లు రవీంద్ర
పామర్రు – వర్ల కుమార రాజ
విజయవాడ సెంట్రల్ – బోండ ఉమ
విజయవాడ ఈస్ట్ – గద్దె రామ్మోహన రావు
నందిగామ – తంగిరాల సౌమ్య
జగ్గయ్యపేట–శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
తాడికొండ – తెనాలి శ్రవణ్ కుమార్
మంగళగిరి – నారా లోకేశ్
పొన్నూరు – ధూళిపాళ్ల నరేంద్ర
వేమూరు(ఎస్సీ) – నక్కా ఆనంద్‌బాబు
రేపల్లె – అనగాని సత్యప్రసాద్
బాపట్ల – వి.నరేంద్ర వర్మ
ప్రత్తిపాడు(ఎస్సీ)–బూర్ల రామాంజినేయులు
చిలకలూరిపేట–ప్రత్తిపాటి పుల్లారావు
సత్తెనపల్లి–కన్నా లక్ష్మినారాయణ
వినుకొండ–జీవీ ఆంజనేయులు
మాచర్ల–జూలకంటి బ్రహ్మానందరెడ్డి
యర్రగొండపాలెం (ఎస్సీ) – గూడూరి ఎరిక్సన్ బాబు
పర్చూరు – ఏలూరి సాంబశివరావు
అద్దంకి – గొట్టిపాటి రవికుమార్
సంతనూతలపాడు (ఎస్సీ) – బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్
ఒంగోలు – దామచర్ల జనార్ధనరావు
కొండపి – డోలా బాల వీరాంజనేయస్వామి
కనిగిరి – ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
కావలి – కావ్య కృష్ణారెడ్డి
నెల్లూరు సిటీ – పి. నారాయణ
నెల్లూరు రూరల్ – కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
గూడూరు (ఎస్సీ) – పాశం సునీల్‌కుమార్
సూళ్లూరుపేట (ఎస్సీ) – నెలవేల విజయశ్రీ
ఉదయగిరి – కాకర్ల సురేశ్
కడప – మాధవిరెడ్డి
రాయచోటి – మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
పులివెందుల– మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
మైదుకూరు – పుట్టా సుధాకర్ యాదవ్
ఆళ్లగడ్డ – భూమా అఖిలప్రియ
శ్రీశైలం – బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
కర్నూలు – టీజీ భరత్
పాణ్యం – గౌరు చరితా రెడ్డి
నంద్యాల – ఎన్ఎండీ ఫరూక్
బనగానపల్లి – బీసీ జనార్దనరెడ్డి
డోన్ – కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
పత్తికొండ – కేఈ శ్యాంబాబు
కోడుమూరు – బొగ్గుల దస్తగిరి
రాయదుర్గం – కాలవ శ్రీనివాసులు
ఉరవకొండ – పయ్యావుల కేశవ్
తాడిపత్రి – జేసీ అస్మిత్ రెడ్డి
శింగనమల (ఎస్సీ) – బండారు శ్రావణి శ్రీ
కల్యాణదుర్గం – అమిలినేని సురేంద్రబాబు
రాప్తాడు – పరిటాల సునీత
మడకశిర (ఎస్సీ) – ఎం.ఈ. సునీల్‌కుమార్
హిందూపురం – నందమూరి బాలకృష్ణ
పెనుకొండ – సవిత
తంబళ్లపల్లె – జయచంద్రారెడ్డి
పీలేరు – నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి
నగరి – గాలి భానుప్రకాశ్
గంగాధర నెల్లూరు (ఎస్సీ)– డాక్టర్ వీఎం. థామస్
చిత్తూరు – గురజాల జగన్ మోహన్
పలమనేరు – ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి
కుప్పం – నారా చంద్రబాబు నాయుడు

# కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

(మొదటి పేజీ తరువాయి..)

రాయ్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్పా వేరే విషయంపై ఆలోచించదు. కాంగ్రెస్ నేతలు వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు. అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత, మహిళా సాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతర విజయవంతం

**నేటి ఫోకస్ న్యూస్, ములుగు–ఫిబ్రవరి24:**

మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియ నుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్ర వేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకు రావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్ఠించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గద్దె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నామే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి నుండి గోవింద రాజులను, పూనుగోండ్ల నుంచి పగిడిద్ద రాజును అటవీ మార్గం మీదుగా కాలినడకన మేడారానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠిస్తారు. సారలమ్మ సహా వీరిని తీసుకువచ్చే ముగ్గురు వడ్డెలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి గద్దెలపై ప్రతిష్ఠింపజేస్తారు. రెండోరోజు సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వస్తుంది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత

సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహాజాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. గద్దెలపైకి సమ్మక్క–సారమ్మ వనదేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు.

# ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి24:**

తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం కొనసాగుతోంది. తాజాగా ప్రణాళిక సంఘాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చోటే దక్కని వారికి నామినేటెడ్ పోస్టులను ఖరారు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. వనపర్తి నియోజకవర్గం నుంచి ముందుగా చిన్నారెడ్డి పేరును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చే సమయంలో ఆ సీటును మెఘా రెడ్డికి కేటాయించింది. చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఇస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా స్టేట్ ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ.మూడు రోజుల క్రితమే ఆర్థిక సంఘాన్ని కూడా నియమించింది సీఎం రేవంత్ సర్కార్. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది. కమిషన్ సభ్యులుగా ఎం. రమేశ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలోత్ నెహ్రూ నాయక్‌లను నియమించారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

# టీఎస్పీఎస్సీ గ్రూప్–1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి24:**

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది.డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజు రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04/2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 2024 ఎంపిక ప్రక్రియలో మూడు రౌండ్‌లు ఉంటుంది. ఇందులో ప్రీ, మెయిన్స్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ రౌండ్స్ ఉంటాయి. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక పేపర్ ఉంటుంది, దీనిలో 150 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తొలగిస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2.5 గంటలు, ప్రధాన పరీక్ష పేపర్ 3 గంటల పాటు ఉంటుంది.

# వనంలోకి సమ్మక్క..

**నేటి ఫోకస్ న్యూస్, ములుగు–ఫిబ్రవరి 24:**

తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం మహాజాతర ముగిసింది. నాలుగు రోజులుగా కోటిన్నర మంది భక్తుల మొక్కులందుకున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను శనివారం సాయంత్రం వడ్డెలు (గిరిజన పూజారులు) ప్రత్యేక పూజల మధ్య వనప్రవేశం చేయించారు. ఉద్విగ్నంగా సాగిన ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు జాతర చివరిరోజు కూడా భక్తులు పోటెత్తారు. వనదేవతలు అడవికి చేరే వేడుక సమయంలో వాన జల్లులు కురవడం గమనార్హం. చివరిరోజు కార్యక్రమం ఇలా.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల వన ప్రవేశం ప్రక్రియ శనివారం సాయంత్రం 4 గంటలకు మొదలై సుమారు రాత్రి ఏడున్నర వరకు సాగింది. తల్లులను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి అడవిలోకి చేర్చారు. ఈ క్రమంలో మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర గిరిజన ఆచారాలతో ప్రత్యేక పూజలు జరిగాయి. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలోని వడ్డెల బృందం గద్దెలపైకి చేరుకుంది. పూజల తర్వాత సమ్మక్క తల్లిని గద్దెల ప్రాంగణం నుంచి భక్తులను దాటుకుంటూ బయటికి తీసుకెళ్లి రాత్రి 7.27 గంటల సమయంలో చిలకలగుట్టకు చేర్చారు. ఇలా ఓవైపు వనప్రవేశ పూజలు జరుగుతుండగానే గిరిజన సంప్రదాయం ప్రకారం.. సమ్మక్క గద్దెలపై భక్తులు సమర్పించిన చీరసారెలు, బంగారం, పసుపు కుంకుమలను స్థానికులు తీసుకునే కార్యక్రమం జరిగింది. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ ప్రసాదాన్ని తీసుకునేందుకు పోటీపడ్డారు. దీనితో ఒక్కసారిగా గద్దెల ప్రాంగణమంతా కోలాహలంగా మారింది.

**కన్నెపల్లికి సారలమ్మ.. :** సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, ఇతర వడ్డెలు సారలమ్మ గద్దె వద్ద గిరిజన సంప్రదాయం ప్రకారం రహస్య పూజలు నిర్వహించారు. గద్దెలపై ఉన్న సారలమ్మ రూపాన్ని కాక సారయ్య నేతృత్వంలోని పూజారుల బృందం కన్నెపల్లికి తీసుకెళ్లింది. గద్దెపై ప్రతిష్ఠించిన మొంటె (వెదురుబుట్ట)ను తీసుకుని జంపన్న వాగు మీదుగా కన్నెపల్లికి చేర్చారు. ఈ సమయంలో భక్తులు పూజారులను తాకడానికి ప్రయత్నించారు. మరోవైపు గోవిందరాజులు, పగిడిద్దరాజుల గద్దెల వద్ద కూడా చివరిరోజు పూజలు జరిగాయి. ఊరేగింపుగా పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లకు.. గోవిందరాజులును ఏటూరునాగారం మండలం కొండాయికి తీసుకెళ్లారు. కాగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి దేవతల వనప్రవేశ సమయంలోనూ భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. దేవతల వనప్రవేశంతో మేడారం మహా జాతర ముగిసిందని ములుగు జిల్లా కలెక్టర్ త్రిపాఠి ప్రకటించారు. ప్రస్తుత మేడారం జాతరకు మొత్తంగా 1.45 కోట్ల మంది భక్తులు వచ్చారని.. వారు ఇక్కడికి చేరుకునేందుకు లక్షన్నర వాహనాలు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

**బుధవారం తిరుగువారం పండుగ..**

సమ్మక్క–సారలమ్మలకు ఈనెల 28న పూజారులు తిరుగువారం పండుగ నిర్వహించనున్నారు. మహాజాతర ముగిసిన తర్వాత ఇలా తిరుగువారం పండుగ సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని.. జాతరకు వచ్చిన భక్తులు చల్లంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటామని పూజారులు తెలిపారు. తిరుగువారం పండుగ సందర్భంగా బుధవారం మేడారం గ్రామస్తులు, ఆదివాసీలు, పూజారుల కుటుంబీకులు ఇళ్లను అలికి శుద్ధి చేస్తారు. సమ్మక్కకు ప్రత్యేక పూజలు చేస్తారు. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. పూజారులు జాతర సమయంలో తమకు ఇళ్లకు ఆహ్వానించిన బంధువులకు కొత్త వస్త్రాలు పెట్టి సాగనంపుతారు. మేడారం మహాజాతర తిరిగి 2026 మాఘమాసంలో జరగనుంది.

# ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి24:**

చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించింది. ఈ ఘటన అందరినీ దిగ్బ్రాంతి గురి చేసింది. తన తండ్రి సాయన్న మరణించిన సంవత్సరానికి ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసింది. అయితే ఈ ప్రమాదానికి కారణం. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపటం, అతివేగమేనని పోలీసులు నిర్ధారించారు. కాగా లాస్య నందిత ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇది రెండు కారు ప్రమాదం. శుక్రవారం జరిగిన ప్రమాదానికి కారణం డ్రైవర్ ఆకాశే.. అయితే నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభ నుంచి వస్తున్నప్పుడు ఆకాష్ కారు నడిపించాడు. అప్పుడూ ఓ వాహనాన్ని తప్పించబోయి.. యాక్సిడెంట్ చేశాడు. అయితే ఈ ప్రమాదానికి ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం . అయితే వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. లాస్య నందిత మృతిపై తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ క్రమంలోనే వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు.. ప్రజాప్రతినిధుల దగ్గర ప్రస్తుతం ఉన్న డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి ఫిట్ నెట్ పరీక్షలు నిర్వహించినున్నట్లు ఆయన వెల్లడించారు.ఇదిలా ఉండగా మహాలక్ష్మి పథకం కింద కండక్టర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో రెగ్యులర్ గా 44లక్షల ప్రయాణాలు జరిగితే.. ఇప్పుడు 55లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి రూ. 12వేల హామీ ఇచ్చామని మంత్రి పొన్నం గుర్తు చేశారు. దాన్ని ఖచ్చింగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మరో వైపు కులగణనపై అధికారులకు శిక్షణ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిహార్ లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్కరికి 150 ఇండ్లు అప్పజెప్పాలరని పేర్కొన్నారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి.. అధికారులను నియమిస్తామన్నారు. నోడల్ ఆఫీసర్ గా బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఉంటుందన్నారు.

నేటి ఫోకస్ న్యూస్









# అభివృద్ధి చేసే మనిషి గ్రామానికి ఒక్కడు చాలు..

- శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ ప్రథమ వారోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే
- జలంధర్ రెడ్డి మాతృమూర్తికి పాదాభివందనం చేసిన ఎమ్మెల్యే
- నియోజకవర్గంలో మీ అభివృద్ధి ప్రజలకు తోడ్పాటునందించాలి
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) –చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 24:**

సొంత గ్రామాన్ని తన వంతు అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తున్నటువంటి జలంధర్ రెడ్డి బ్రదర్స్ ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అభినందించడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ప్రథమ వారోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామివారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ..... గతంలో సినిమా రూపంలో శ్రీమంతుడు అనే సినిమా చూడడం జరిగింది. అందులో హీరో గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే సన్నివేశాలు చూడడం జరిగింది. శ్రీమంతుడు సినిమాను మించి మన ప్రాంత వాసి, ఆల్ ఇండియా అనూష అనూష ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి బ్రదర్స్ వాళ్లు మన ప్రాంతంలో జన్మించడం అదృష్టంగా భావించాలన్నారు. ఇలాంటి సేవ దృక్పథం కలిగి ఉన్న జలంధర్ రెడ్డి లాంటి వాళ్లు నియోజకవర్గంలో గ్రామానికి ఒక్కరు ఉంటే చాలని కొనియాడారు. మీ సేవలు మా నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందించాలని వారిని ఎమ్మెల్యే కోరారు. తధానంతరం గొప్ప మనసున్న జలంధర్ రెడ్డి ఫ్యామిలీ మాతృమూర్తి కి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు శ్రీకృష్ణ పాదాభివందనం చేశారు. పలు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం వల్ల క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు అమ్రాబాద్ మండలానికి తీసుకురావడం జరిగిందన్నారు. నేడు మన నల్లమల్ల ప్రజల కలలు వెలికి తీయడానికి స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మీ కలలు వెలికి తీసేందుకు నిర్వహిస్తామన్నారు. అవసరమనుకుంటే సీఎం రేవంత్ రెడ్డిని మన ఉమ్మడి అమ్రాబాద్ మండలానికి తీసుకొస్తానని గుర్తు చేశారు. మద్దిమడుగు వంతెన నిర్మాణం త్వరలో చేపడతామన్నారు. అదేవిధంగా మన ప్రాంతానికి రెండు నేషనల్ రహదారులు రావడం ఎంతో సంతోషంగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, అనూష ప్రాజెక్ట్ అధినేత జలంధర్ రెడ్డి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, వందలాదిగా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.





ఉద్యమకారులం, మేము తెలంగాణ ఉద్యమ కారులం
తెలంగాణ వారసులం.. తెగువకలిగిన తేజసులం
కడుపు మండినోల్లం.. కష్టసుఖాలను కలియ సూసినోల్లం
స్వరాష్ట్ర సాధనకోసం.. శ్రమించిన శ్రామికులం..
ఉద్యమకారులం.. మేము తెలంగాణ ఉద్యమకారులం
తెలంగాణ వారసులం.. తల్లి దండ్రుల ఆజ్ఞలను
దిక్కరించినోల్లం.. రోడెక్కినోల్లం ధర్నాలు, రాస్తారోకోలు చేసినోల్లం
అహింస సిద్ధాంతాన్ని నమ్మినోల్లం.. ఉద్యమకారులం..
మేము తెలంగాణ ఉద్యమకారులం.. తెలంగాణ వారసులం..
వంటవార్పులు చేసినోళ్ళం.. సకలజనుల సమ్మెచేసినోల్లం..
సంఘటితమై పోరాడినోల్లం.. స్వాభిమానాన్ని చాటుకున్నోళ్ళము..
చావంటే భయం లేనోల్లం.. లాటి దెబ్బలు తిన్నోళ్ళం..
కోర్టు బోనులు ఎక్కినోల్లం.. కటకటాల పాలు అయినోళ్ళం..
చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఉన్నోల్లం..
ఉద్యమకారులం మేము తెలంగాణ ఉద్యమకారులం
తెలంగాణ వారసులం.. తెలంగాణ ఆశయ సాధన కోసం
పోరాడిన కాళోజి, అందెశ్రీ, కొమరం భీమ్ దాశరధి చాకలి
అయిలమ్మల పోరాట స్పూర్తికి ఆకర్షితులమై
అడుగులు వేసినోళ్ళం.. ఆత్మ బలిదానాలు చేసినోల్లం
అనుకున్నది సాదించినోల్లం.. స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చినోళ్ళం
అంతులేని అభిమానధనులను కలిగినోల్లం
అరుణోదయమై ఉదయిస్తున్న అమరవీరుల ఆశయాలకు
అనుగుణంగా ఉద్యమిస్తున్న ఉద్యమ కారులం,
మేము తెలంగాణ ఉద్యకారులం.. తెలంగాణ వారసులం
స్వరాష్ట్ర సాధన కోసం సమయపాలన పాటించినోళ్ళం
మా కష్టాలను కన్నీళ్ళను తుడువమంటున్నము
మా తల్లిదండ్రుల వేదనను, రోదనను ఆలకించమని
వేడుకుంటున్నోల్లం.. తెలంగాణ స్వతంత్ర సమరయోధుల
పింఛన్ ఇవ్వమని కోరుకుంటున్నోళ్ళం..
మా ఆకాంక్షను అవగతం చేసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాం..
అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు స్వరాష్ట్ర అభివృద్ధిని కోరుకునేటోల్లం
ఉద్యమకారులను, చావంటే భయం లేనోళ్ళం, అమరవీరుల
త్యాగాల పునాదుల మీద జీవిస్తున్నోళ్ళం..
వారి పోరాట స్పూర్తితో నడిచే ఉద్యమకారులను..
తెలంగాణ ఉద్యమకారులం , వెనుకడుగు వేయని వీర
సైనికులం మేము.. స్వరాష్ట్ర సాధనకోసం
ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తూ..
తెలంగాణ పోరాటంలో పాలుపంచుకున్న ప్రతిఒక్కరికి
పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటూ..

**తెలంగాణ ఉద్యమాభివందనాలతో నా ఈ కవిత..**
**నాల్లం శ్రీనివాస్ (కవి)**
**తెలంగాణ ఉద్యమకారులు**
**మహానగరంలో న్యూస్ రిపోర్టర్ తొర్రూర్,**
**మహబూబాబాద్ జిల్లా**
**చరవాణి సంఖ్య :9949639860**



## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి

- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా మాజీ మంత్రి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. 40 ఏళ్లుగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చిన్నారెడ్డికి క్యాబినెట్ హోదాతో కూడిన సముచిత స్నానం దక్కిందని ఆయన కొనియాడారు.

## సీసీ కెమెరాలో పట్టుబడ్డ వేటగాళ్లు

- మనుబోతు చంపిన నలుగురిపై కేసు నమోదు
- అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ఆలస్యక వెలుగులోకి వచ్చిన వైనం..
- అటవీ శాఖలో పనిచేస్తున్న టెంపర్వరి ఉద్యోగులు కేసులో నిందితులే..
- మద్దిమడుగు రేంజ్ అధికారి ఆదిత్య

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 24:**






అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ మద్దిమాడుగు రేంజ్ పరిధిలో మనుబోతును చంపిన నలుగురు వేటగాళ్లపై అటవీశాఖ రేంజ్ అధికారి ఆదిత్య శనివారం తెలిపారు. మద్దిమడుగు రేంజ్ లో పందిగుండం సెక్షన్ ఉమ్మన్ పెంట డబ్లు బీట్ లో తేదీ:– 2/2/2024 రోజున విశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్ ఫేస్ 4 లో బాగంగా కెమెరాలు అమర్చడం జరిగింది. అమర్చిన కెమెరా లలో తేది 23/2/2024 రోజున కెమెరాలో అటవీశాఖ అధికారులు డేటా చెకింగ్ చేస్తున్న సందర్భంలో అడవి జంతువులను వేటాడిన ఫోటోలు లభించడం జరిగిందని రేంజ్ అధికారి ఆదిత్య తెలిపారు. ఫోటోలను క్షుణంగా పరిశీలిస్తుండగా నలుగురు వేటగాళ్లు సీసీ కెమెరాల పోటీలు పట్టు పడ్డారని తెలిపారు. వేటగాళ్లు అడవిలో మనాబోతు తీసుకొని వెల్లుచున్న దాసరి లాలు, దాసరి శ్రీను, జెల్లీ కృష్ణ మద్ది మడుగు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ఇందులో కాశమోని రామన్ పరారీలో ఉన్నాడని అటవీ శాఖ అధికారి ఆదిత్య తెలిపారు. వీరితోపాటు (పేపర్ పిక్కర్ల) లాలు, (అనిమల్ ట్రాక్టర్) గా శీను లు అటవీ శాఖలో టెంపర్ వరి గా పనిచేస్తున్నారని గుర్తించడం జరిగింది. ముగ్గురిని ప్రస్తుతం అదుపులోకి తీసుకొని వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ శాఖలో పనిచేస్తున్న ఇద్దరిని వెంటనే విధుల నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. రామంజి రామంజి పరార్ లో ఉండడం పై అతనిపై నాలుగు కేసు లు నమోదు చేయడం జరిగిందని రేంజ్ అధికారి ఆదిత్య అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు కాశన్న, మతిన్, భగ్న, మ్యూజిక్ గోరి, జితేందర్, వంశీ, బేస్ క్యాంపు వాక్యాలు పాల్గొన్నారు.

అందులో పైన పేర్కొన్న
1.లాలు (పేపర్ పిక్కర్‌గా),
2.శ్రీను (అనిమల్ ట్రాకర్‌గా, వీరు ఇద్దరు



అటవి శాఖలో టెంపరరి పనిచేస్తున్నారు అని గుర్తించడం జరిగింది.

వెంటనే పై పేర్కొన్న 3 ముగ్గురిని అదుపులోకి తీసుకొని వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 %గాష్% ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. శ్రీను అనిమల్ ట్రాకర్, మరియు లాలు పేపర్ పీక్కర్, వారి ఇద్దరినీ వీధుల నుండి తప్పించడం జరిగింది.



## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉపయోగించుకోండి

- ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి డి.రాజేష్ బాబు

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) –జయశంకర్ ఫిబ్రవరి 24:**



09.03.2024 రోజు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి రాజేష్ బాబు సూచించారు. శనివారం జిల్లా కోర్టులో న్యాయ మూర్తులు, పబ్లిక్ ప్రాసి క్యూటర్స్ మరియు పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా జడ్జి. సామరస్యంతో పరిష్కరించుకునే కేసులను జాతీయ లోక్ అదాలత్ దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధి కారులకు సూచించారు. కోర్టు కానిస్టేబుల్స్, ఎస్ ఎస్ ఓ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు ఇలాంటి కేసులను గుర్తించి లోక్ అదాలత్ దృష్టికి తీసుకు రావాలని కోరారు. జిల్లాలో 13,919 కేసులు పెండింగ్లో ఉన్నాయని ,సివిల్ కేసులు ,క్రిమినల్ కేసులు, మనీ రికవరీ కేసు లాంటి కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. కేసుల పరిష్కా రంలో కోర్ట్ కానిస్టేబుల్స్ క్రియాశీలకంగా ఉండాలని ఆయన కోరారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ సబిత మాట్లాడుతూ.. ఉచితంగా న్యాయసహాయం అందించేందుకు లీగల్ సెల్ అథారిటీ సిద్ధంగా ఉంద ని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామరస్య పూ ర్వకంగా కేసుల పరిష్కారం దిశగా ఆలోచించి లోక్ అదాలత్ కు హాజ రుకావాలని తెలియజేశారు. జిల్లాలోని కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ న్యాయమూర్తులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తులందరూ కేసుల పరిష్కారానికి ఉత్సా హంగా సిద్ధంగా ఉన్నారని వారి యొక్క సేవలను వినియోగించుకో వాలని, పోలీస్ అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా కేసులకు పరిష్కారాలు చూపాలని న్యాయమూర్తులందరినీ కోరారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సబిత, కే మమతా రెడ్డి, కుమారి శ్రీనిధి మరియు అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడితే కఠిన చర్యలు..

- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకట్ రమణ

**నాగర్ కర్నూల్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)–జయశంకర్ ఫిబ్రవరి 24**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభ మవుతున్నాయని, జిల్లాలో కొన్ని ప్రైవేట్ కళాశాలల మాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తున్నాట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్ బోర్డ్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. అదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని నేరుగా %ంఎఅవ. ఎస్ట్రస్ట్ర.స్ట్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా నేరుగా డౌన్ లోడ్ చేసు కాని పరీక్షలకు హాజరు కావచ్చు నన్నారు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం కూడా అవసరం లేదని, ఈ సమాచారాన్ని అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులెవరూ ఆందోళనా చెందవద్దని పరీక్షలకు నిర్భయంగా హాజరుకావాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## కేటీఆర్ అచ్చంపేటకు వచ్చే ముందు ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలి

- మీ హాయంలో వేసిన శిలాఫలకాలు మిమ్ములను వెక్కిరిస్తున్నాయి...
- ఈ ప్రాంతానికి ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావ్...
- గువ్వల నోరు అదుపులో పెట్టుకో..
- నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారు గుర్తుంచుకో..
- నువ్వు నీ అనుచరు ఇసుకను అడ్డుపెట్టుకొని వ్యాపారం చేసింది మీరు...
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 24:**



కేటీఆర్ అచ్చంపేటకు వచ్చే ముందు నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గువ్వల బాలరాజు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని నేను అనుకుంటే అచ్చంపేటలో ఎక్కడ కూడా తిరగవని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హెచ్చరించాడు. గత పది సంవత్సరాలుగా ఇసుక మాఫియా చేసిన నీవు నాపై ఆరోపణ చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండిపడ్డారు. కమిషన్ల బేరం చేసేది నీవని అది పట్టణ ప్రజలందరికీ తెలుసునన్నారు. నేడు అచ్చంపేటకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణ చెప్పి ఆయనతోపాటు గువ్వల బాలరాజు పట్టణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2021 లో 2 వేల కోట్లతో అచ్చంపేట అభివృద్ధి అని చెప్పి శిలాఫలకాలు వేసి శంకుస్థాపనలు చేసి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అవి నేటికీ దిష్టిబొమ్మల దర్శనమిస్తున్నాయని ఆయన ఘాటుగా వాక్యాన్నిచ్చారు. అంబేద్కర్ కళాభవనం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అని స్టేడియం అభివృద్ధి చేయడం జరుగుతుందని, శృతి వనం సుందరవణంగా చేస్తారని మాయ మాటలు చెప్పి పట్టణ ప్రజలను మోసం చేసిన విషయం మరిచిపో యారన్నారు. గతంలో సిసి రోడ్ల నిర్మాణం నాసికంగా ఆయన బినామీలు చేపట్టారని మాట్లాడారు. గతంలో నీవు చేసిన భూ ఆక్రమణలు కబ్జాలపై త్వరలోనే నిరూపిస్తానన్నారు. అచ్చంపేట అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు తో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని ఎక్కడ సీసీ రోడ్లలో నాణ్యత లోపించిన చర్యలు తప్ప వని ఆయన హెచ్చరించారు. కృష్ణానది పై వంతెన నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా దేవరకొండ నుండి కొల్లాపూర్ వరకు హైవే రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అందులో భాగంగా ఇప్పటికే రెండు అమలు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 27న మరో రెండు హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంత్రియా నాయక్, గోపాల్ రెడ్డి, రాజేందర్, రామానాథం, కౌన్సిలర్ గౌరీ శంకర్, కటకం రఘురాం, గిరి వర్ధన్ గౌడ్, అంతటి మల్లేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వాలంటైన్ సక్సెస్ కోసం వరుణ్ ఎదురుచూపు..



విజయం కోసం పరితపిస్తున్న యువనటుల్లో మెగా కుటుంబం నుండి వచ్చిన వరుణ్ తేజ్ ఒకరు. వరుణ్‌కి ఒక మంచి బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అయింది. ఐదేళ్ల క్రితం చేసిన 'గద్దలకొండ గణేష్' అనే సినిమా పరవాలేదు బాగానే ఆడింది అని అన్నారు, అంతే ఆ తరువాత వరుణ్ కొన్ని సినిమాలు చేసినా విజయం మాత్రం వరించలేదు. ఆ సినిమా తరువాత పాండెమిక్ రావటం, కొంచెం విరామం తీసుకోవటం జరిగింది. 'గద్దలకొండ గణేష్' చేసిన మూడేళ్ళ తరువాత 'ఘని' అని బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన సినిమా చేశారు, కానీ అది తీవ్ర నిరాశే మిగిల్చింది. విడుదలైన రెండో రోజుకే ఆ సినిమాని కొన్ని థియేటర్స్ నుండి తీసేసారు. ఆ తరువాత వరుణ్ ఎక్కువ సినిమాలు ఒప్పుకోలేదు అనే చెప్పాలి. ఆ తరువాత వచ్చిన 'ఈ3: ఫన్ అండ్ ఫ్రస్టేషన్' ముందు వచ్చిన 'ఎఫ్ 2' కి సీక్వెల్ గా వచ్చింది. ఇందులో వెంకటేష్ ఇంకో కథానాయకుడిగా వేశారు, కానీ ఈ సినిమా మొదటి సినిమా అంత విజయం సాధించలేదనే చెప్పాలి. గత సవంత్సరం 'గాండీవధారి అర్జున' అనే గూఢచారి, యాక్షన్ నేపథ్యం వున్న సినిమా చేశారు. ప్రవీణ్ సత్తారు దీనికి దర్శకుడు. అయినా ఈ సినిమా కూడా డిజాస్టర్‌గా నిలిచింది. గత సంవత్సరం తన సహచరి నటి లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇది తెలుగు, హిందీ భాషల్లో విడుదలవుతోంది. ఇది ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొన్ని నిజ సంఘటనల ఆధారంగా మలిచిన చిత్రం అని చెపుతున్నారు. దీనికి హిందీ దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించారు. అయితే ఇది మరి తెలుగు ప్రేక్షకులకు ఆసక్తికరంగా ఉంటుందా అని ఒక చిన్న సందేహం అని పరిశ్రమలో టాక్. అలాగే ఈ సినిమా వార్ నేపథ్యం కూడా ఉంటుంది అని చెపుతున్నారు.ఇలాంటి నేపథ్యం వుండే సినిమాలు తీసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంతకు ముందు వరుణ్ తేజ్ 'అంతరిక్షం' అనే సినిమా ఒకటి చేశారు. కానీ ఇది ప్రేక్షకులకి అంతగా ఎక్కలేదు. మరి ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా తెలుగు ప్రేక్షకులకి ఆసక్తికరంగా ఉంటుందా? ఎందుకంటే ఈ సినిమా టైటిల్ ఇంగ్లీష్‌లో వుంది, మరి ఇలాంటి టైటిల్ పెడితే మాస్ ప్రేక్షకులు థియేటర్స్‌కి వస్తారా అని ఒక సందేహం కూడా వుంది అని చర్చ. అదీ కాకుండా ఈమధ్య పాన్ ఇండియా కథలంటూ తెలుగు నటులు చాలామంది ప్రయత్నాలు చేశారు, కానీ ఎవరూ సఫలం కాలేదు. మరి వరుణ్ సినిమా ఎంతవరకు విజయం సాధిస్తుందో చూడాలి. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాకి ప్రచారాలు కూడా బాగానే చేస్తున్న వరుణ్ తేజ్‌కి ఇప్పుడు ఒక మంచి విజయం కావాలి, అందుకోసం ఎదురుచూస్తున్నారు, ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అతనికి ఆ బ్రేక్ ఇస్తుందని ఆశిద్దాం!







## సరిపోదా శనివారం.. నాని ఫస్ట్‌లుక్ విడుదల

నానిహీరోగా నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకుడు. డివివి ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై డి.వి.వి. దానయ్య నిర్మిస్తున్నారు. శనివారం నాని పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ సమవర్తి.. సమవర్తి అంటూ ఇందులో నాని సూర్య అనే పాత్రలో నటిస్తున్నాడు. 'కోపాలు రకరకాలు. ఒక్కో మనిషిలో ఒక్కోలా ఉంటుంది. కానీ ఆ కోపాన్ని క్రమబద్ధంగా, ఓ పద్ధతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే పిచ్చి నా కొడుకుని చూశారా? నేను చూశా... పేరు సూర్య... రోజు శనివారం' అంటే హీరో పాత్రను ప్రతినాయక పాత్ర పోషిస్తున్న ఎస్.జె. సూర్య పరిచయం చేశారు. గ్లింప్స్‌లో హీరో ఇంట్రడక్షన్ ఇచ్చిన తీరు బావుంది. నాని మాస్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ప్రియాంక ఆరుళ్ మోహన కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నారు.

## ముగ్గురు భామల క్రూ

బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. లూట్‌కేస్' ఫేమ్ రాజేష్ కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ముగ్గురు ఎయిర్ హోస్టెస్ గెటప్‌లో కనిపిస్తున్నారు. టబుతో ప్రమాదం అని, కరీనాను దొంగ అని, కృతి సనన్‌ను నకిలీ అని పోస్టర్స్‌కు క్యాప్షన్ ఇవ్వడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేస్తున్న ముగ్గురు మహిళల జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జీజ్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






## బికినీలో అదరగొట్టిన సమంత

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రొటీన్ లైఫ్ ఫొటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే లేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికీనిలో స్విమ్ చేస్తూ దిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే తెగ వైరల్‌గా మారాయి. దీంతో చాలామంది హాలీడేస్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్స్ పెడుతుండగా మరికొందరు సమంత ఏంటి విడాకుల తర్వాత రోజురోజుకు గ్లామర్ డోస్ పెంచుతుందంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఇదిలాఉండగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం బయటి దేశాల్లో ఎక్కువగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ఇక ఆమె తాజాగా నటించిన బాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ త్వరలో విడుదల కానుంది.